# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**42 - పేతురు యేసును ఎరుగననుట**

(JESUS IS BETRAYED BY PETER)



సమర్పించినవారు

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**Bible Stories for Children to Read and Color**

## 42 - పేతురు యేసును ఎరుగననుట

(JESUS IS BETRAYED BY PETER)



# <u>42 - పేతురు యేసును ఎరుగననుట</u>

<u>(JESUS IS BETRAYED BY PETER)</u>

*యోహాను 18:10-27*

పేతురు యేసు యొక్క శిష్యుడు (అనుచరుడు). అందువలన అందరికంటే తనకే యేసును గూర్చి బాగుగా తెలుసునని పేతురు యొక్క ఉద్దేశ్యము. అయితే యేసు పేతురుతో, "ఈరాత్రి కోడికూయకముందే నీవు నన్ను ఎరుగనని ముమ్మారు పలికెదవు," అని అన్నాడు. సైనికులు తనను బంధించి తీసుకెళ్ళినప్పుడు తనను ఎవరు కూడా అనుసరించవద్దని యేసు తన శిష్యులకు చెప్పాడు. అయితే పేతురు అందరికంటే తనకే ఎక్కువ తెలుసునని అభిప్రాయపడ్డాడు. అందువలన బంధింపబడిన యేసును వెంబడించి ఆయన తీసికొనిపోబడిన సభా ప్రాంగణము ఆవరణములోనికి పేతురు కూడా చేరాడు. ప్రధాన యాజకుని ఇంటిలోనుండి ఒక దాసిచిన్నది బయటకు వచ్చింది. ఆమె పేతురును చూచి, "నీవు యేసు శిష్యులలో ఒకనివి కాదా?" అని అన్నది. అందుకు పేతురు "నీవు ఏమి చెప్పుచున్నావో నాకు తెలియదు." అన్నాడు. వెంటనే కోడి ఒకసారి కూసెను. ఆ సాయంకాలము ఎక్కువ చలిగా ఉన్నందున పేతురు ఒక చలిమంటముందు చలి కాచుకుంటున్నాడు. ఇంకొక దాసుడు పేతురును చూచి "నీమాటలను బట్టి నీవు కచ్చితముగా యేసుతో ఉన్నవారిలో ఒకనివే," అన్నాడు. అందుకు పేతురు ఒట్టుపెట్టుకొనుచూ, "నిజముగా నీవు మాట్లాడుచున్నదేమిటో ఆ యేసు ఎవరో నేను ఎరుగనే ఎరుగను" అన్నాడు. పేతురు ఈ మాటలు మాట్లాడిన వెంటనే కోడి రెండవ సారి కూసెను. ఎంత విచారకరమైన మాటలు పేతురు మాట్లాడినాడు. తాను యేసు స్నేహితుడినని ఒప్పుకుంటే తనను కూడా ఎక్కడ బంధించుదురోయని ప్రజలకు భయపడి పేతురు అబద్ధమాడినాడు. యేసు ఆ దారివెంట వెళ్ళుచూ పేతురువైపు చూచాడు. కనిపెట్టుకొని ప్రార్థన చేయుమని యేసు చెప్పిన హెచ్చరికను పేతురు జ్ఞాపకము చేసుకొన్నాడు. తాను చేసిన ఈ చెడ్డపనినికి పేతరు ఎంతో సంతాపపడుచు బయటకు వెళ్ళి ఏడ్చాడు.

ప్రార్థన

ప్రభువైన యేసూ! మేము చెడ్డపనులను చేయకుండా నిన్ను కనిపెట్టుకొని ప్రార్థించుట మాకు నేర్పింపుము. మేము ఎప్పుడైనా తప్పుచేసిన యెడల నిన్ను క్షమాపణ అడుగుటకును, నీవు మా ప్రార్థన ఆలకించుదువని మేము ఎరుగునట్లు మాకు నేర్పించుము. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

రోమా 12:14

"మిమ్మును హింసించువారిని దీవించుడి, దీవించుడిగాని శపింపవద్దు."

## బైబిల్ లోని జీవులు

# కోడిపుంజు



పుంజు అనగా మగ కోడి. పశువుల పాక అంతా కూడా తనదైనట్లుగా అది తిరుగుచూ ఇతర కోళ్ళపై అధిపత్యము చెలాయించు చుండును. "కోక్కరోకో" అని అరచుచు తాను పశువులపాక అంతటికి యజమానుడనని అందరికి తెలియ జేయుచుండును.

యేసు పేతురుకు చెప్పిన కోడిపుంజు కూత కూడ ఇటువంటిదే. కోడి పుంజు రెండు సార్లు కూయకముందే నీవు నన్నెరుగవని మూడుసార్లు అబద్ధమాడుదువని యేసు పేతురుతో అనెను.

# కీర్తనలు 32:1-5

1 పాపాలు క్షమించబడిన వాడు ధన్యుడు. తన
పాపాలు తుడిచి వేయబడినవాడు ధన్యుడు.
2 అపరాధి అని యెహోవా చేత ప్రకటించబడని
వాడు ధన్యుడు. తన పాపాలను దాచిపెట్టేందుకు
ప్రయత్నించని వాడు ధన్యుడు.
3 దేవా నేను నీతో మరల మరల మాట్లాడాను. కానీ
నా రహస్య పాపాలను గూర్చి నేను చెప్పలేదు.
నేను ప్రార్థించిన ప్రతిసారీ నేను బలహీనుడను
మాత్రమే అయ్యాను.
4 దేవా, నీవు రాత్రింబవళ్లు నా జీవితాన్ని నాకు
మరింత కష్టతరమైనదిగా చేశావు. తీవ్రమైన
వేసవిలో బాగా ఎండిపోయిన భూమిలా నేను
తయారయ్యాను.
5 అయితే అప్పుడు నేను నా పాపాలన్నిటినీ
యెహోవా దగ్గర ఒప్పుకోవాలని నిర్ణయించు
కొన్నాను. కనుక యెహోవా, నా పాపాలను
గూర్చి నేను నీతో చెప్పుకొన్నాను. నా దోషాన్ని
ఏదీ నేను దాచిపెట్టలేదు. మరియు నీవు నా
పాపాలను క్షమించావు.

Translated by CLCI Bible College - Nidubrolu